WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లాబ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

facbook.vaaradhinews.com

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.vaaradhinews.com

సంపుటి:1
సంచిక:38
శుక్రవారం,
11.10.2024

ఊరూ–వాడ పూల పండుగ

- ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు
- ఆటపాటలతో అలరించిన మహిళలు

వారధి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు, యువతులు అంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబరాలు చేసుకున్నారు. మహిళలంతా తీరొక్క పువ్వులతో అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ సంబురాలతో నగరంలోని ట్యాంక్‌బండ్ పరిసరాలు కాంతులీనాయి. వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క బతుకమ్మను భావితరాలకు అందిద్దామని సూచించారు.

ఊరూరా సద్దుల బతుకమ్మ వేడుకలు
రాష్ట్రమంతటా వేలాది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అని ఆనందంగా ఆడిపాడారు. వేలాది మంది మహిళలు, పిల్లలతో హనుమకొండ పద్మాక్షి అమ్మవారి గుండం జనసంద్రంగా మారింది. కరీంనగర్, నల్గొండ, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్

2 లో

దసరా తర్వాత కులగణన

- రాహుల్ గాంధీ ఆదేశాలు పాటిస్తాం
- 60 రోజుల్లో బీసీ గణన పూర్తిచేస్తాం
- డిసెంబర్ 9 నాటికి రిజర్వేషన్ల ఖరారు
- ఆ తర్వాతే స్థానిక ఎన్నికల షెడ్యూల్
- బీసీ నాయకులకు సీఎం రేవంత్ హామీ

వారధి, స్టేట్ బ్యూరో:
కులగణన చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకున్నదని, స్టేట్ బీసీ కమిషన్ సైతం ఆ సన్నాహాల్లోనే ఉన్నదని, దసరా పండగ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రక్రియ మొదలవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో, బీసీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ఇచ్చిన హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను పెంచుతామని నొక్కిచెప్పారు. కులగణన ప్రక్రియను 60 రోజుల వ్యవధిలో పూర్తిచేసి డిసెంబరు 9 నాటికి రిజర్వేషన్లను ఖరారు చేస్తామన్నారు. ఆ తర్వాతే స్థానిక సంస్థల (గ్రామీణ) ఎన్నికలు జరుగుతాయన్నారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ సహా పలువురు బీసీ ఎమ్మెల్యేలు కులగణన విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్ళి చర్చించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ కుల గణనపై క్లారిటీ ఇచ్చారు. కులగణనతో పాటు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నందున బీసీ సంఘాలన్నీ సహకరించాలని సీఎం రిక్వెస్టు చేశారు. కులగణన ఎలా జరగాలో స్టేట్ బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులతో పాటు వివిధ శాఖల అధికారులతో రివ్యూ జరిగిందని, రాష్ట్ర ప్రణాళికా (ప్లానింగ్) బోర్డు ఆధ్వర్యంలో జరుగుతుందనే స్పష్టత వచ్చిందని వీరికి సీఎం వివరించారు. అవసరమైనంత సిబ్బందిని ప్లానింగ్ బోర్డు సమకూర్చడంతో పాటు ఏయే శాఖలతో సమన్వయించుకోవాలో కూడా ఆ విభాగమే చూసుకుంటుందని తెలిపారు. బీసీ కమిషన్‌కు, ప్లానింగ్ బోర్డుకు సమన్వయకర్తగా సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించనున్నట్లు కూడా బీసీ సంఘాల ప్రతినిధులకు సీఎం వివరించారు. ఇంటింటి సర్వేలో కులాల వివరాలను సేకరించడంతో పాటు బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక వెనకబాటుతనంపైనా తగిన ప్రశ్నావళి, ప్రొఫార్మా, డాటాబేస్ రూపకల్పన తదితరాలపైనా మెకానిజం రూపొందినట్లు వివరించారు.

కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి బీసీ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రణాళిక విభాగం ద్వారా కులగణన నిర్వహించాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు సీఎంకు తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతమయ్యేందుకు తమ వంతు కృషి, సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాలు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను సీఎం గుర్తుచేశారని, సమగ్ర కులగణన పూర్తిచేసి బీసీ రిజర్వేషన్లను పెంచడానికి కట్టుబడి ఉన్నట్లు సీఎం తమకు వివరించారని జాజుల శ్రీనివాసగౌడ్ మీడియాకు తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేయడంతో పాటు బీసీ కమిషన్‌ను నియమించి కులగణనకు ఎలాంటి అవరోధాలు, న్యాయపరమైన చిక్కులు రాకుండా పకడ్బందీగా జరిగేలా అన్ని జాగ్రత్తలు

2 లో

ఆదాయం పెంచాల్సిందే..

- టార్గెట్ రీచ్ అయ్యి తీరాలి
- లీకేలు అరికట్టి వసూళ్లు పెంచాలి
- నెలవారీ టార్గెట్ పెట్టుకోండి
- సంస్కరణలు చేపట్టండి
- ప్రజలపై భారం పడకుండా చూడాలి
- అన్ని విభాగాల్లో విజిలెన్స్ నిఘా పెంచాలి
- అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

వారధి, స్టేట్ బ్యూరో:
బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనాలకు అనుగుణంగా ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చడంపై వివిధ శాఖల అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. లీకేజీలను అరికట్టి పన్ను వసూళ్ళను పెంచాలని నొక్కిచెప్పారు. ఆదాయాన్ని ఆర్జించే వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొన్నారు. టాక్స్ రెవెన్యూతో పాటు నాన్-టాక్స్ ఆదాయాన్ని కూడా పెంచడానికి ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ప్రణాళిక రూపొందించిందని గుర్తుచేసిన సీఎం రేవంత్... ఆ మేరకు టార్గెట్ రీచ్ కావాలని స్పష్టం చేశారు. వివిధ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయ్యే నిధుల గురించి ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఆర్థిక మంత్రిత్వశాఖ బాధ్యతలను కూడా చూస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సచివాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయా విభాగాల అధికారులకు స్పష్టమైన

2 లో

ఒకవైపు యుద్ధం.. మరోవైపు స్నేహ గీతం

- 21వ శతాబ్దం భారత్, ఆసియాన్‌దేశాలదే
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

రైతుభరోసా జాడ పత్తా లేదు

- వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని వంచనతో మళ్లీ ముంచారు
- అరకొర సాయం చేసి చేతులు దులుపుకున్నారు
- రైతులకు పరి హారమా? పరిహాసమా?
- ట్విట్టర్ వేదికగా సర్కార్‌పై కేటీఆర్‌ఫైర్

వారధి, స్టేట్ బ్యూరో:
వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని సర్కార్ వంచనతో మళ్లీ ముంచిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. రైతులకు పరి హారమా? పరిహాసమా? అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. దానికి వివిధ వార్తా పత్రికల కథనాలను జోడించారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే, వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయమని అన్నారు. నాలుగు లక్షల 15 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు, వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.

నివేదిక నిజం కాదా?
పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేశారని, ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎలా ఎగిరిపోయాయని విమర్శించారు. 79 వేల 574 ఎకరాలకే కంటి

2 లో

మంత్రి కొండా సురేఖకు షాక్

- నాంపల్లి కోర్టులో కేటీఆర్ పరువు నష్టం దావా
- క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రిక్వెస్ట్
- అక్టోబర్ 14కు విచారణ వాయిదా
- నాగార్జున కేసులో మంత్రికి కోర్టు సమన్లు
- తదుపరి విచారణ 23వ తేదీకి వాయిదా
- మంత్రిని వెంటాడుతున్న వరుస కేసులు

వారధి, స్టేట్ బ్యూరో:
మంత్రి కొండా సురేఖకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ షాక్ ఇచ్చారు. గురువారం నాడు నాంపల్లి కోర్టులో ఆమెపై పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌ను సాక్షులుగా పేర్కొన్నారు. పిటిషన్‌తో పాటు మంత్రి వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియోలు, వీడియోలు, స్క్రీన్ షాట్స్ తదితర 23 రకాల ఎవిడెన్సులను కోర్టులో సబ్‌మిట్ చేశారు. మంత్రిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే కేటీఆర్ పిటిషన్‌పై విచారణ

2 లో

నాకు రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీనే

- మనవరాలి పెళ్లి కార్డు ఇచ్చేందుకు వెళ్లా
- ఇప్పుడు రాజకీయాలు మాట్లాడను
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన మల్లారెడ్డి

2 లో

పెళ్ళిళ్ల సీజన్ వచ్చేసింది..

- 3 నెలల పాటు మంచి ముహూర్తాలు
- ఒక్కటి కానున్న వేలాది జంటలు
- కళకళలాడనున్న వ్యాపారాలు
- దేశవ్యాప్తంగా లక్షల వివాహాలు జరగొచ్చని అంచనా

వారధి, స్టేట్ బ్యూరో:
హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని తన అల్లుడు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజశేఖర్ రెడ్డి కుమార్తె పెళ్లి ఆహ్వాన పత్రిక కిషన్‌రెడ్డికి అందజేసి వివాహ

2 లో

తెలంగాణ పర్యటనకు రండి..

- ప్రపంచ స్థాయి వేదికపై తెలంగాణ టూరిజం స్టాల్
- ప్రారంభించిన మంత్రి జూపల్లి
- తెలంగాణ చరిత్ర, వారసత్వ సంపద, పర్యాటకంపై ప్రచారం
- తెలుగు అసోసియేషన్ సభ్యులతో చర్చలు

వారధి, స్టేట్ బ్యూరో:
లాస్ వెగాస్‌లోని మాండలే బేలో నిర్వహించిన "ఐఎంఈఎక్స్ అమెరికా 2024" ట్రేడ్ షోలో ప్రపంచ స్థాయి వేదికను తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. తెలంగాణ శతాబ్దాల ఘనమైన చరిత్ర, వారసత్వం,సుసంపన్న సంస్కృతి, ప్రకృతి రమణీయత, పర్యాటక ప్రాంతాల గురించి స్థానిక మీడియా, ట్రావెల్ సొల్యూషన్స్ ప్రతినిధులు, తెలుగు అసోసియేషన్ సభ్యులతో మంత్రి జూపల్లి

2 లో

కడసారి వీడ్కోలు

- రతన్ టాటా అంత్యక్రియలు పూర్తి
- భారీగా తరలివచ్చిన అభిమానులు, ప్రముఖులు
- జనసంద్రంగా మారిన వర్లీ పరిసరాలు

వారధి న్యూస్, ముంబై:
పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు యావత్భారతావని కన్నీటి వీడ్కోలు పలికింది. మహారాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు నిర్వహించారు. ముంబయి వర్లీలోని శ్మశానవాటికలో అతిరథ మహారథుల సమక్షంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, టాటా గ్రూపు ఉన్నతోద్యోగులు, పారిశ్రామిక వేత్తలు రతన్ టాటాకు తుది వీడ్కోలు పలికారు. కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ రతన్ టాటా అంత్యక్రియల్లో పాల్గొన్నారు

నివాళులర్పించిన ప్రముఖులు
అంతకుముందు ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్ నుంచి వర్లీ శ్మశానవాటిక వరకు అంతిమ యాత్ర సాగింది. మహనీయుడిని కడసారి చూసేందుకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. రతన్ టాటా అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ప్రజల సందర్శనార్థం గురువారం సాయంత్రం 3:30 గంటల వరకు ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లో రతన్ టాటా భౌతిక కాయాన్ని ఉంచారు. ఆ సమయంలో ప్రజలతో ప్రముఖులు నివాళులు అర్పించారు.

మంత్రి కొండా సురేఖకు షాక్

తరువాయి భాగం
జరిపిన కోర్టు తదుపరి విచారణను అక్టోబర్ 14కు వాయిదా వేసింది.

పిటిషన్‌లో కేటీఆర్ ఏం చెప్పారంటే..
మంత్రి హోదాలో ఉంటూ కొండా సురేఖ తనపై నిరాధారమైన ఆరోపణలు చేశారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, తొమ్మిదేళ్లు మంత్రిగా బాధ్యతలు చేపట్టానని.. దేశ విదేశాల్లో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి అవార్డులు పెట్టుబడులను తీసుకొచ్చాను.. బెస్ట్ ఐటీ మినిస్టర్‌గా 2020లో అవార్డు తీసుకున్నానని తెలిపారు. కొన్ని ఛానల్స్‌లో మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను చూశాను.. తనపై చేసిన వ్యాఖ్యలన్నీ తప్పుడు ఆరోపణలు అని పేర్కొన్నారు. తన పరువుకు తీవ్ర నష్టం వాటిల్లేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేసిందని కేటీఆర్ పిటిషన్‌లో తెలిపారు. బీఎన్ఎస్ 356సెక్షన్ కింద చర్యలు తీసుకోవాలని కోరారు.

మంత్రికి కోర్టు నోటీసులు..
అక్కినేని నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టులో అక్కినేని నాగార్జున పరువు నష్టం దావా వేసిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం నాగార్జున వాంగ్మూలం తీసుకున్న నాంపల్లి కోర్టు.. తాజాగా.. నాగార్జున కుటుంబంపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. ఈనెల 23న పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంటూ విచారణను అదే రోజుకు వాయిదా వేసింది.

అసలేం జరిగిందంటే..
కొద్ది రోజుల క్రితం మంత్రి కొండా సురేఖ దుబ్బాకలో జరిగిన షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో స్థానిక ఎంపీ రఘునందన్ రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక చేనేత కార్మికుల తయారు చేసిన ఓ కండువా లాంటి దండను కొండా సురేఖకు వేశారు. ఈ ఫోటోను బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోల్ చేశారు. అసభ్యకరంగా కామెంట్లు పెట్టారు. దీనిపై కొండా సురేఖ తీవ్ర మనస్థాపం చెందారు. కన్నీరు పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య, సమంత విడాకులకు కారణం కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ వల్లే ఎంతోమంది హీరోయిన్లు ఇక్కడి నుంచి వెళ్లిపోయారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్ కన్వెన్షన్ కూల్చకుండా ఉండేందుకు.. కేటీఆర్ సమంతను తన వద్దకు పంపాలని నాగార్జున కుటుంబాన్ని డిమాండ్ చేశాడని తెలిపారు. ఈ నేపథ్యంలో నాగార్జున, నాగచైతన్య కేటీఆర్ వద్దకు వెళ్లాలని సమంతపై ఒత్తిడి తెచ్చారని.. కానీ దానికి సమంత ఒప్పుకోలేదని తెలిపారు. దీంతో నాగార్జున తన ఇంటి నుంచి వెళ్లిపోవాలని సమంతను ఆదేశించాడని.. ఆమె విడాకులు తీసుకుని వెళ్లిపోయిందని తెలిపారు. అయితే మంత్రి చేసిన కామెంట్లపై సినీ ఇండస్ట్రీ మొత్తం ఒక్కటై తప్పుబట్టడంతో కొంత వెనక్కు తగ్గారు. సమంత విషయంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు కొండా సురేఖ ప్రకటించారు. అయినప్పటికీ వెనక్కు తగ్గని నాగార్జున.. మంత్రిపై నాంపల్లి కోర్టులో పరువు

నష్టం పిటిషన్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా కోర్టు నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలను కూడా సేకరించింది.

దసరా తర్వాత కులగణన

తరువాయి భాగం
తీసుకుంటున్న విషయాన్ని కూడా సీఎం తమకు వివరించారని పేర్కొన్నారు.
కులగనన విజయవంతమయ్యేందుకు వీలుగా బీసీ సంఘాల ప్రతినిధులు, మేధావులు సమన్వయంగా రాష్ట్రప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని సీఎం కోరినట్లు తెలిపారు. ఈ కుల గణన చారిత్రాత్మకంగా ఉంటుందని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా చేపడతున్నట్లు తెలిపారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్న అంశాన్ని కూడా నొక్కిచెప్పారని జాజుల శ్రీనివాసగౌడ్ తెలిపారు. బీసీ మేధావులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి సూచనలు, సలహాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, బీసీ మేధావుల ఫోరం కన్వీనర్ చిరంజీవిలు, బీసీ కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాంకుర్మ, ప్రొఫెసర్ బాగయ్య, వేముల వెంకటేష్, ఉప్పరి శేఖర్ సగర, వేణుమాధవ్, బి మణి మంజరి, సింగం నగేష్, గొడుగు మహేష్ యాదవ్, తదితరులు సీఎంతో జరిగిన భేటీలో పాల్గొన్నారు.

ఊరూ–వాడ పూల పండుగ

- ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు
- ఆటపాటలతో అలరించిన మహిళలు

తరువాయి భాగం
తదితర జిల్లాల్లో బతుకమ్మ సంబరాలు అత్యంత కోలాహలంగా సాగుతున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబురాలు నేటితో ముగిశాయి.

అలరించిన లేజర్ షో
హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై జరిగిన బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ మహిళలు బతుకమ్మను ఆడుతున్నారని తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలను తెలిపే విధంగా ఈ సంబరాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వేడుకల్లో మంత్రితో పాటు మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో లేజర్ షో అందరినీ అలరించింది. మరోవైపు జిల్లాల్లో సద్దుల బతుకమ్మ వేడుకల కోసం అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. ఏ ప్రాంతంలో చూసినా బతుకమ్మ పాటలతో సందడి వాతావరణం కనిపించింది.

రైతుభరోసా జాడ పత్తా లేదు

తరువాయి భాగం
తుడుపుగా పరిహారం ఇచ్చి మమ అనిపించడం దారుణమని కేటీఆర్ ఆరోపించారు. అపార నష్టంతో అల్లాడుతున్న రైతులను ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా, మానవత్వం ప్రదర్శించలేరా అని ప్రశ్నించారు. ఐదు లక్షల 20 వేల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం నివేదిక ఇచ్చింది నిజం కాదా? ఇప్పుడు ఇంత భారీ కోతలా అని కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

పెట్టిన పెట్టుబడి కొట్టుకుపోయి రాళ్లు, ఇసుక మేటలు వేసిన పొలాలను బాగు చేసుకోవడానికి పదివేలు ఏమూలకూ సరిపోవన్న ఆయన అందులోనూ కుదింపులు చేయడం ఏమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నదాత ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని ఆ బాధ్యత నుంచి తప్పించుకోకుండా నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి పరిహారం అందించాలని కోరారు. 'రుణమాఫీలో దగా జరిగింది, రైతుభరోసా జాడ పత్తా లేదన్న కేటీఆర్ వరదలు ముంచెత్తి నష్టాల్లో, కష్టాల్లో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవడం లేదు' అని ధ్వజమెత్తారు. అన్నదాతపై ఎందుకీ వివక్ష అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు పూర్తిస్థాయిలో పంట నష్టం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకుంటే బీఆర్ఎస్ తరపున రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేసేందుకు సిద్ధమని తెలిపారు.

పెళ్ళిళ్ల సీజన్ వచ్చేసింది..

తరువాయి భాగం
మహోత్సవానికి హాజరుకావాలంటూ సాదరంగా ఆహ్వానించారు. మనవరాలు పెళ్లి శుభలేఖ ఇచ్చి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వంగా ఆహ్వానించడానికి తాము బీజేపీ కార్యాలయానికి వచ్చినట్లు మల్లారెడ్డి తెలిపారు. వ్యక్తిగతంగా కిషన్‌రెడ్డి నాకు చిన్నప్పట్నుంచి బాగా తెలిసిన వ్యక్తి ఆయన బీజేపీలో అంచెలంచెలుగా కేంద్రమంత్రి స్థాయిదాకా ఎదగడం చాలా సంతోషంగా ఉందన్నారు.
మరోవైపు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి తన అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి వెళ్లారు. మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు పెళ్లి ఆహ్వాన పత్రికను సీఎం రేవంత్ రెడ్డికి మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి కలిసి అందజేశారు.మూడు రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కూడా కలిసిన మల్లారెడ్డి ఆహ్వాన పత్రిక అందజేశారు. దీంతో మల్లారెడ్డి తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారని పుకార్లు వచ్చాయి. దీన్ని ఖండించిన మల్లారెడ్డి మనువరాలు పెళ్లి నేపథ్యంలో చంద్రబాబును కలిసినట్టు తెలిపారు. ఇవాళ మాత్రం తనకు రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీనని వ్యాఖ్యానించడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

నాకు రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీనే

- మనవరాలి పెళ్లి కార్డు ఇచ్చేందుకు వెళ్లా
- ఇప్పుడు రాజకీయాలు మాట్లాడను
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన మల్లారెడ్డి

వారధి, స్టేట్ బ్యూరో:
హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని తన అల్లుడు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజశేఖర్ రెడ్డి కుమార్తె పెళ్లి ఆహ్వాన పత్రిక కిషన్‌రెడ్డికి అందజేసి వివాహ మహోత్సవానికి హాజరుకావాలంటూ సాదరంగా ఆహ్వానించారు. మనవరాలు పెళ్లి శుభలేఖ ఇచ్చి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వంగా ఆహ్వానించడానికి తాము బీజేపీ కార్యాలయానికి వచ్చినట్లు మల్లారెడ్డి తెలిపారు. వ్యక్తిగతంగా కిషన్‌రెడ్డి నాకు చిన్నప్పట్నుంచి బాగా తెలిసిన వ్యక్తి ఆయన బీజేపీలో అంచెలంచెలుగా కేంద్రమంత్రి స్థాయిదాకా ఎదగడం చాలా సంతోషంగా ఉందన్నారు.
మరోవైపు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి తన అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి వెళ్లారు. మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు పెళ్లి ఆహ్వాన పత్రికను సీఎం రేవంత్ రెడ్డికి మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి కలిసి అందజేశారు. మూడు రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబునాయుడును కూడా కలిసిన మల్లారెడ్డి ఆహ్వాన పత్రిక అందజేశారు. దీంతో మల్లారెడ్డి తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారని పుకార్లు వచ్చాయి. దీన్ని ఖండించిన మల్లారెడ్డి మనువరాలు పెళ్లి నేపథ్యంలో చంద్రబాబును కలిసినట్టు తెలిపారు. ఇవాళ మాత్రం తనకు రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీనని వ్యాఖ్యానించడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణ పర్యాటనకు రండి..

తరువాయి భాగం
చర్చించారు. విశ్వనగరమైన హైదరాబాదు "భారత దేశం సదస్సుల రాజధానిగా" అంతర్జాతీయ సదస్సులకు వేదికగా, ప్రపంచ స్థాయి పెట్టుబడులకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. పర్యాటక, వినోదం, వ్యాపార, ఐటీ, హెల్త్, ఫార్మా రంగాల్లో అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ప్రగతిశీల విధానాలతో తమ ప్రభుత్వం పెట్టుబడులను ప్రోత్సహించడంతో పాటు.. పర్యాటక రంగంలో భాగస్వాముల సహకారంపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. వాణిజ్య ప్రదర్శనలో ఏర్పాటు చేసిన విదేశీ స్టాళ్లను మంత్రి జూపల్లి సందర్శించారు. కొత్త అనుభూతులు, అన్వేషించని ప్రదేశాలను చూడాలని కోరుకునే నేటి తరం పర్యాటకులకు స్వాగతం పలికేందుకు తెలంగాణ రాష్ట్రం సిద్ధంగా ఉందన్నారు. ఘనమైన వారసత్వ సంపదతో అలరారుతున్న తెలంగాణ రాష్ట్రంలో పర్యటించాలని ఆయా దేశాల ప్రతినిధులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానం పలికారు. భారతదేశం నుంచి వచ్చిన అతి కొద్ది మందిలో ఒక తెలంగాణ ప్రతినిధిగా ఈ ట్రేడ్ షోలో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.ఎస్. ఓంప్రకాశ్, టిఎస్టిడిసి మార్కెటింగ్ జిఎం కె.అంజి రెడ్డి, హెచ్సీవిబి సిఇఓ గ్యారీ ఖాన్, హైటెక్స్ మీటీ, నాంధారి ఈవెంట్స్ నుండి సహ ప్రదర్శకులు హాజరయ్యారు.

ఆదాయం పెంచాల్సిందే..

తరువాయి భాగం
దిశానిర్దేశం చేశారు.

ప్రజలపై భారం పడొద్దు..
దీనికి కొనసాగింపుగా సీఎం రేవంత్ సైతం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు త్రైమాసికాల్లో సాధించిన ప్రగతిని రివ్యూ చేసి రానున్న ఆరు నెలల్లో బడ్జెట్ అంచనాలు సాకారమయ్యేలా సూచనలు చేశారు. కమర్షియల్ టాక్స్, జీఎస్టీ, ఎక్సయిజ్, రవాణా, మైనింగ్, రెవెన్యూ (ల్యాండ్), హౌజింగ్ తదితర పలు శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొని పన్నుల వసూళ్ళపై సీఎంకు గణాంకాలతో సహా వివరించారు. లీకేజీలు లేకుండా అనుసరిస్తున్న విధానాలు, ఇందుకోసం ప్రత్యేకంగా నిఘా వ్యవస్థను యాక్టివ్ చేయడం గురించీ వివరించారు. మద్యం దుకాణాల్లో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్న వస్తున్న ఆరోపణలు, ఫిర్యాదులను ప్రస్తావించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క... విజిలెన్స్ విభాగాన్ని పటిష్టం చేయాలని, ప్రభుత్వానికి రావాల్సిన రెవెన్యూపై కోత పడకుండా, ప్రజల నుంచి ఎక్కువ మొత్తంలో వసూలు చేయకుండా పటిష్ట నిఘా పెట్టాలని సూచించారు.

పకడ్బందీ చర్యలు తీసుకోండి..
గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా వాటిని క్రమం తప్పకుండా చెల్లించడం, వాటి మీద వడ్డీలకు కూడా భారీ స్థాయిలో ఖజానా నుంచి వెచ్చించాల్సి వస్తున్నందున సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఇబ్బంది రాకుండా ఆర్థిక శాఖ మరింత యాక్టివ్ కావాల్సిన అవసరాన్ని సీఎం, డిప్యూటీ సీఎం నొక్కిచెప్పారు. రాజీవ్ స్వగృహ పరిధిలోని ఇండ్లకు సంబంధించిన పెండింగ్ వర్క్స్‌ను వీలైనంత తొందరగా కంప్లీట్ చేసి వాటిని విక్రయించడంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. హౌజింగ్ బోర్డు పరిధిలో ఉన్న స్థలాలను విక్రయించడం ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయంపైనా, రూపొందించాల్సిన విధివిధానాలపైనా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సకాలంలో వివిధ స్కీముల ద్వారా రావాల్సిన నిధులను రప్పించుకోవడంపైనా, యుటిలైజేషన్ సర్టిఫికెట్లను ఎప్పటికప్పుడు సమర్పించడంపైనా దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

డివొల్యూషన్ వాటాగా రూ. 3,745 కోట్లు
కేంద్ర ప్రభుత్వం నుంచి డివొల్యూషన్ (కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా) రూపంలో తెలంగాణకు రావాల్సిన రూ. 3,745 కోట్లు శుక్రవారం విడుదలయ్యాయి. ఇందులో ఆనవాయితీగా మూడవ త్రైమాసికం (అక్టోబరు నెలలో) ఇవ్వాల్సిన రూ. 1,872 కోట్లతో పాటు తదుపరి వాయిదాగా రావాల్సిన అంతే మొత్తాన్ని అడ్వాన్సుగా చెల్లించింది. ప్రతీ రాష్ట్రం వసూలు చేస్తున్న కేంద్ర పన్నుల్లో సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ రూపొందించిన 42% కోటాలో తెలంగాణ వాటాగా 2.1% చొప్పున ఈ నిధులను కేంద్రం విడుదల చేసింది. అన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్రం నుంచి అక్టోబర్ నెలలో రూ. 89,086.50 కోట్లు రావాల్సి ఉన్నది. దీన్ని విడుదల చేయడంతో పాటు పండగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రాలకు తదుపరి ఇచ్చే వాయిదాను కూడా అడ్వాన్సుగానే ఇప్పుడు విడుదల చేసింది. దీంతో అన్ని రాష్ట్రాలకు కలిపి మొత్తం రూ. 1.78 లక్షల కోట్లను ఒకేసారి రిలీజ్ చేసింది.

ఒకవైపు యుద్ధం.. మరోవైపు స్నేహ గీతం

- 21వ శతాబ్దం భారత్, ఆసియాన్ దేశాలదే
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

వారధి న్యూస్, న్యూఢిల్లీ:
21వ శతాబ్దం భారత్, ఆసియాన్ దేశాలదేనని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. తమవి శాంతి కాముక దేశాలని.. పరస్పరం జాతీయ సమగ్రత, సార్వభౌమాధికారాలను గౌరవించుకుంటామని ఆయన తెలిపారు. భావితరాల కోసం బంగారు భవిష్యత్తును నిర్మించాలనే బలమైన సంకల్పంతో భారత్, ఆసియాన్ దేశాలు ముందుకు సాగుతున్నాయన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని మోడీ గురువారం ఉదయం లావోస్‌కు చేరుకున్నారు. రాజధాని వియెన్‌టియేన్‌లో జరిగిన 21వ భారత్‌ఆసియాన్ సదస్సులో ఆయన ప్రసంగించారు. "ప్రపంచంలో పలుచోట్ల యుద్ధాలు జరుగుతున్నాయి. ఉద్రిక్తతలు తీవ్రరూపు దాలుస్తున్నాయి. ఇటువంటి క్లిష్ట తరుణంలో ఇండియా ఆసియాన్ స్నేహబంధం మరింత బలోపేతం అవుతుండటం గొప్ప విషయం" అని మోడీ పేర్కొన్నారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలోని సముద్ర జలాల్లో చైనా దూకుడుకు కళ్లెం వేయడంపై భారత ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇండోపసిఫిక్ ప్రాంతంలోని సముద్ర జలాల్లో గతేడాది సైనిక విన్యాసాలు చేశాం. ప్రాంతీయ సుస్థిరత, భద్రత కోసం మేమంతా కలిసికట్టుగా ఉంటాం" అని మోడీ స్పష్టం చేశారు. ఆసియాన్ దేశాలతో భారత్ వాణిజ్యం గత పదేళ్లలో రెట్టింపై రూ.10 లక్షల కోట్లకు చేరిందన్నారు.

సంబంధాల బలోపేతానికి 10 పాయింట్ల ప్రణాళిక
ఆసియాన్ ప్రాంతంలోని దేశాలతో భారత్ సంబంధాల బలోపేతానికి 10 పాయింట్ల కార్యాచరణ ప్రణాళికను భారత ప్రధాని ప్రకటించారు. యువజన సదస్సులు, స్టార్టప్ ఫెస్టివల్స్, మ్యూజిక్ ఫెస్టివల్స్, హ్యాకథాన్, ఆసియాన్ఇండియా మహిళా సైంటిస్టుల సదస్సు, ఆసియాన్ఇండియా పరిశోధనా సంస్థల సదస్సు, ఢిల్లీ డైలాగ్ వంటి వాటి ద్వారా సంబంధాలు బలోపేతం అవుతాయన్నారు. భారత్‌లోని నలందా యూనివర్సిటీ, అగ్రికల్చరల్ యూనివర్సిటీలలో చేరే ఆసియాన్ దేశాల విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌లను రెట్టింపు చేస్తామని మోడీ తెలిపారు. ఆసియాన్‌భారత్ సరుకు రవాణా ఒప్పందంపై 2025 కల్లా సమీక్షిస్తామని చెప్పారు. 2025ను ఆసియాన్ భారత్ పర్యాటక సంవత్సరంగా మోడీ ప్రకటించారు. ఇందుకోసం ఉమ్మడి ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు భారత్ తరపున రూ.41 కోట్లు అందిస్తామని ఆయన వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు 'అమ్మ కోసం ఒక మొక్క నాటండి' కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆసియాన్ దేశాల నేతలకు మోడీ పిలుపునిచ్చారు.

దుర్గాదేవి అలంకరణలో వాసవి మాత

- వైభవోపేతంగాచండీయాగం

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: నాగర్ కర్నూల్. జిల్లా కేంద్రంలోని వాసవి కన్యezకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న 54వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విశేష పూజా కార్యక్రమంలో పలువురు దంపతీయుతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ఆలయానికి విచ్చేసిన జిల్లా వైద్య అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి ప్రసాద్ దంపతులను ఆలయ అర్చకులు హరిబాబు ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు మరియు ఉత్సవ కమిటీ వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొనగా ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన చండీయాగంలో సుమారు 40 మంది జంటలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం పూర్ణాహుతితో పూజా కార్యక్రమాలను ముగించగా ఆలయ అర్చకులు పూజలో పాల్గొన్న దంపతులను ఆశీర్వదించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది భక్తులు తీర్థప్రసాదములను భోజనాన్ని స్వీకరించారు అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాస్టర్ బంగారు బాబు ఆధ్వర్యంలో శ్రీరక్ష కోలాట బృందం బతుకమ్మలు మరియు కోలాటాలను ప్రదర్శించారు అనంతరం మాయ దృశ్య రూపాన్ని ప్రదర్శించారు.

జిల్లా జడ్జి ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

- సైక్రియాటిస్ట్ పుష్పలత

వారధి న్యూస్, వనపర్తి టౌన్: వనపర్తి జిల్లా కోర్టు సముదాయము నందు జిల్లా జడ్జి రజిని ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా సైక్రియాటిస్ట్ పుష్పలత మాట్లాడుతూ జిల్లాలోని కోర్టుల పరిధిలో పనిచేస్తున్న సిబ్బందిని ఉద్దేశించి పని చేసే చోట మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, ఎలాంటి మానసిక ఆందోళనలు ఉన్న మనో నిబ్బరంతో ఉన్న మానసిక సమస్యను తోటి సహోద్యోగులతో చర్చిస్తే సగం మానసిక బాధ తొలగిపోతుందని, మానసిక ప్రవర్తనలో మార్పు వచ్చిన వెంటనే మానసిక వైద్య నిపుణులను సంప్రదించాలని, టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు కాల్ చేసి మానసిక సమస్యను పరిష్కరించుకోవాలని, ప్రతి ఒక్కరూ యోగ, ధ్యానం, సత్ప్రవర్తన, విశ్రాంతి, మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ జడ్జిలు జానకి, రవికుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవింద్ యాదవ్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీనివాస్ కొండ, మహేశ్వర చారి పాల్గొన్నారు.

ప్రజలంతా శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి...

- శాంతి భద్రతలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు*
- ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి*

వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధిప్రజలంతా శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి అన్నారు.గురువారం బుగ్గారం మండలంలోని గోపులాపూర్ గ్రామంలో బతుకమ్మ ,దసరా పండుగలను పురస్కరించుకుని గ్రామస్తులతో శాంతి సమావేశాన్ని బుగ్గారం ఎస్.ఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులనుద్దేశించి సి.ఐ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగ ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని,అలాగే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రతి ఒక్కరూ స్నేహపూర్వక వాతావరణంలో కలిసి మెలిసి ఉండాలని సీఐ సూచించారు.ధర్మపురి సర్కిల్ పరిధిలోని ప్రజలకు సీఐ ముందస్తుగా "దసరా" శుభాకాంక్షలు తెలిపారు.బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన ఉపేక్షించేది లేదన్నారు.అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసు స్టేషన్ కు వచ్చి తనను కలువవచ్చని తెలిపారు. విజయదశమి పండుగను ప్రజలంతా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్.ఐ పిలుపునిచ్చారు

సీఎం రాక ఏర్పాట్లను సమీక్షించిన ఎమ్మెల్యే

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి శనివారం దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు సొంత గ్రామం కొండారెడ్డిపల్లికి రానున్న సందర్భంగా శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లను అచ్చం పేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ శుక్రవారం సమీక్షించారు. సీఎం రాక సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రత్యేక అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల కారణంగా మానసిక రోగులుగా మారుతున్నారు

- సీనియర్ సివిల్ జడ్జి, డి .ఎల్. ఎస్ .ఏ. సెక్రటరీ బి. సబిత

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:ప్రతి ఒక్కరూ మానసిక రోగులుగా మారడానికి ప్రధానంగా మత్తు పానీయాలే ప్రధాన కారణం అని జిల్లా న్యాయ సేవా సంస్థ(డి ఎల్ ఎస్ ఏ) సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి. సబితా పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మానసిక రోగుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ నేటి భావిభారత పౌరులు మత్తు పానీయాలు అలవాటు చేసుకుని మానసిక రోగులుగా మారి తమ బంగారు భవిష్యత్తు చీకటిమయం చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారు మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, తాగిన మైకంలో తోటి వ్యక్తులతో ఘర్షణలకు దిగి నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. చిన్న వయస్సు నుండి యువత పదార్థాలకు బానిసలు కావడం వల్ల మానసిక ప్రశాంతతను కోల్పోయి మానసిక రోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు. వీటితోపాటు ప్రధానంగా సెల్ ఫోన్ వాడకం ప్రతి ఒక్కరి జీవితంలో ఆటంకంగా మారింది, పుట్టిన పిల్లల నుండి వృద్ధుల వరకు సెల్ ఫోన్ వాడకం నిత్య కృత్యమైందని అన్నారు. పిల్లలకు అన్నం తినిపించాలంటే సెల్ ఫోన్ కావాలి, ప్రతి ఒక్కరికి వారి జీవితంలో సెల్ ఫోన్ వాడకం ప్రధానంగా మారడంతో కుటుంబ సంబంధాలు, భార్యాభర్తల బాంధవ్యాలు బలహీన పడుతున్నాయని అన్నారు. మారిన జీవనశైలి యాంత్రిక జీవన విధానంతో ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతను కోల్పోయి మానసిక రోగులుగా మారుతున్నారని అన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా , తోటి వారితో స్నేహం చేయడం అలవాటు చేసుకుంటే ఈ సమస్యను పూర్తిగా నివారించే అవకాశం ఉందని అన్నారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, వైద్యులు రవి శంకర్, డాక్టర్ వెంకట దాస్, డాక్టర్ శ్రీనివాసులు, మానసిక వైద్యురాలు అంబుజ, న్యాయవాదులు మధుసూదన్ రావు, బ్రహ్మేశ్వర్, శ్యాం ప్రసాద్ రావు రాంబాబు, బి రామచంద్ర, కుమార్ కోర్టు సిబ్బంది కేశవరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు కాళికా మాతగా అమ్మవారి దర్శనం..

వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి జిల్లా కేంద్రంలోని వైశ్య భవనంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించగా కాళికా మాత రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.గత ఏడు రోజులుగా అమ్మవారికి వేద పండితులచే నిత్య పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అదేవిధంగా ప్రతి నిత్యం వివిధ రకాల ప్రసాదాలతో అమ్మవారికి నివేదన సమర్పించి నిత్య హోమం నిర్వహించారు. కాగా గురువారం దుర్గాష్టమి పురస్కరించుకొని చండీ హవన కార్యక్రమం పూర్ణాహుతి నిర్వహించారు.భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ మహదాశీర్వచన కార్యక్రమం చేశారు. వైదిక క్రతువులు అన్యారంభట్ల శ్రీనివాస్ శర్మ,సిరిసిల్ల భాస్కర్ శర్మ,శ్రీధర వెంకటరమణ తదితరులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వూటూరి నవీన్ కుమార్,బొడ్ల రాజు,పెద్ది శ్రీనివాస్,అర్వపల్లి రాజేందర్ ,కొండ. నాగరాజు,ఎలిమేలి చంద్రకాంత్ ,సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:పైలెట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను ప్రామాణికంగా తీసుకొని, ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో నిర్వహించే కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు కె నీతారామారావు, దేవ సహాయంలతో కలిసి ఆర్డీవోలు, తాహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో డిజిటల్ కార్డుల సర్వే పై కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఫ్యామిలి డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టినా కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను పకడ్బందీగా పూర్తి చేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు . పైలెట్ ప్రాజెక్టు ద్వారా నిర్వహించిన డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియలో గుర్తించిన సమస్యలు, కుటుంబ వివరాల నమోదు తదితర వివరాలపై అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో నిర్వహించే కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను పైలెట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన డిజిటల్ కార్డుల సర్వేను ప్రామాణికంగా తీసుకొని జిల్లాలో విజయవంతంగా డిజిటల్ కార్డుల ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:అచ్చంపేట పట్టణం విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మంతటి. నారాయణ ని గురువారం పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు.విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ ఏ పాఠశాలలో పనిచేసిన అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాలకు మరియు విద్యార్థులకు కావలసిన భౌతిక వనరులను కల్పించి విద్యార్థుల సర్వతోన్నత అభివృద్ధికి తోడ్పడినాడని తెలిపారు. నేను తాడూరు పాఠశాలలో పనిచేసే సమయంలో నారాయణ గారు కొరటికల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్నారు.మా పాఠశాల నుండి కొరటికల్ పాఠశాలకు విద్యార్థులకు ఆటల సామాగ్రి మరియు కుట్టు మిషన్లు బీరువాలు ఎన్పీజీఈఎల్ పథకం కింద విద్యార్థులకు ఇప్పించడం జరిగిందన్నారు. నారాయణ గారు ఏ పాఠశాలలో పనిచేసిన ఆ విద్యార్థులకు టై బెల్టులు, గుర్తింపు కార్డులు, మధ్యాహ్న భోజన పథకానికి ప్లేట్లు,గ్లాసులు అదేవిధంగా విద్యార్థులకు బూట్లు పాఠశాలకు సౌండ్ సిస్టం బెంచీలు కుర్చీలు టేబుల్స్ బీరువాలు దాతల నుండి ఇప్పించడం జరిగిందన్నారు.హరితహారంలో భాగంగా యుపిఎస్ పల్కపల్లి పాఠశాలలో దాదాపు 700 ల వివిధ రకాల మొక్కలను నాటించడం జరిగిందని అన్నారు.నారాయణ గారు జిల్లా,రాష్ట్ర,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల నుండి దాదాపు 30 అవార్డులు పొందినారని అన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత కూడా నాగర్ కర్నూల్ DEO ఆఫీసులో జిల్లా మానిటరింగ్ అధికారిగా పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడినాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జంగిరెడ్డి,ప్రభాకర్, కుమారస్వామి, సాయిలు, జగాల్ రెడ్డి,కాజా మహిసుద్దీన్,శంకర్, రామస్వామి,రామచంద్రయ్య,గఫార్,రామచంద్రారెడ్డి,ముత్యాలు,యూసుఫ్, బాలేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలి..

- బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి.
- మేడిపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బేష్..
- జిల్లా ఎస్.పి అశోక్ కుమార్
- వార్షిక తనిఖీల్లో భాగంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి: ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. గురువారం వార్షిక తనిఖీ లో భాగంగా జిల్లాలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు.బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని తెలిపారు.గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని, అసాంఘిక కార్యకలాపాల పట్ల ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్, బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల పై ఎస్.పి రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5s అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్ లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ లో ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్ మెంట్ లో జనరేట్ చేసిన రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి డిఎస్పీ ఉమా మహేశ్వర రావు ,డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్.ఐ లు శ్యామ్ రాజ్ రాజ్రీ కాంత్ ,నవీన్.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల అవసరాలకు తగ్గట్టుగా తీసుకొస్తున్న చట్టాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

- లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ బాల నాగయ్య

వారధి న్యూస్, వనపర్తి టౌన్:మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా తీసుకొస్తున్న చట్టాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తద్వారా సమ సమాజం నిర్మాణం రూపం దిద్దుకుంటుందని లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ బాల నాగయ్య అన్నారు. గురువారం వనపర్తి పట్టణ సమీపంలో శ్రీనివాస్ పురం గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో పేద, మహిళ ,వృద్ధుల తదితర వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు ప్రవేశపెట్టారని అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాదులు డి. కృష్ణయ్య,ఎం. ఆంజనేయులు,ఎం. రఘు,సఖి కేంద్ర నిర్వాహకురాలు కవిత మహిళా చట్టాలు, గృహహింస, ఫోక్సా, తదితర చట్టాలపై మాట్లాడి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో లోక్ అదాల సంస్థ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా బీఎస్పీ ఇంచార్జిగా దొడ్డి శ్రీనివాస్

వారధి న్యూస్, షాద్ నగర్: బీఎస్పీ పార్టీకి రంగారెడ్డి జిల్లా ఇంచార్జిగా దొడ్డి శ్రీనివాస్ (న్యాయవాది) నియమితులైనారు. ఈ నియామకాన్ని తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షులు మంద ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్, గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్ నిర్వహించిన సమావేశంలో ప్రకటించారు. దొడ్డి శ్రీనివాస్ తన నియామకంపై స్పందిస్తూ, రంగారెడ్డి జిల్లాలో బీఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు, వీరిలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు P. లింగం, పానుగంటి ప్రవీణ్, జిల్లా మహిళా కన్వీనర్ కంబాలపల్లి శాంత, మహేశ్వరం నియోజకవర్గం మహిళా కన్వీనర్ హిందూమతి, చేవెల్లి అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ అబ్రహం లింకన్, ఇతర స్థానిక నేతలు కూడా పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు మరియు పోలీసు సిబ్బందికి దసరా శుభకాంక్షలు

- జోగులాంబ జోన్7 th డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్

వారధి న్యూస్ మహబూబ్ నగర్, దుర్గాష్టమి సందర్భంగా, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరగిన ఆయుధ మరియు వాహన పూజ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించబడింది. ఈ పూజలో ముఖ్య అతిథిగా జోగులాంబ జాన్7 th డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్ తోపాటు జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి ఐపీఎస్ పాల్గొన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధ పూజకు ప్రత్యేక స్థానం ఉందని వివరించారు. పోలీసు వ్యవస్థలోని ప్రతీ సభ్యుడు ఆయుధాన్ని గౌరవిస్తూ, బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.ఈ పూజ సందర్భంగా ఆయుధాలను మరియు వాహనాలను పూలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పోలీసు వ్యవస్థలో ఇది సంప్రదాయమై, ప్రతి సంవత్సరం దసరా పండుగ సమయంలో ఈ పూజను జరుపుకుంటామని అన్నారు అనంతరం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు మరియు పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సిబ్బందిని స్ఫూర్తివంతంగా ఉద్దేశించి, సమాజంలో శాంతి, భద్రతను కాపాడడంలో తమ పాత్ర ఎంత ముఖ్యమైందో వివరించారు. ఈ పూజా కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, పి సి ఆర్ బి డిఎస్పి రమణా రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, వన్ టౌన్ సీఐ అప్పయ్య, రూరల్ సిఐ గాంధీ, ఆర్ ఐఅడ్మిన్ కృష్ణయ్య, ఆర్ ఐ ఎం టి ఓ నగేష్, ఆర్ ఐ డిటిసి రమేష్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

జడ్చర్ల లో తొలగిపోనున్న వర్షపు నీటి కష్టాలు

- అభివృద్ధి పనులకు రూ.22.94 కోట్ల మంజూరు
- రూ.14 కోట్లతో వర్షపునీటి కాల్వల నిర్మాణాలు
- 27 వార్డుల్లోనూ డ్రైన్లు, సిమెంటు రోడ్లు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి

వారధి న్యూస్ మహబూబ్ నగర్, జడ్చర్ల మున్సిపాల్టీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వం రూ.22.94 కోట్లను మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ఈ నిధులను మంజూరు చేయించామని గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల మున్సిపాల్టీలో అభివృద్ధికి అత్యవసరమైన పనులకు నిధులు కావాలని తాను రూ. 22.94 కోట్ల కు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి సమర్పించగా ప్రభుత్వం వాటిని యధాతథంగా మంజూరు చేసిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. జడ్చర్లలో వర్షం కురిసినప్పుడు వర్షపు నీరు ప్రవహించడానికి అనువైన డ్రైనేజీ వ్యవస్థలేని కారణంగా వర్షపునీరంతా రోడ్లపై నిలబడిపోయే పరిస్థితి ఉందని ప్రస్తుతం మంజూరైన ఈ నిధులలో రూ. 14 కోట్లతో వర్షపు నీరు ప్రవహించే డ్రైన్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేవీ థియేటర్ నుంచి కిష్టారెడ్డి లాండ్ వరకూ, వీరశివాజీ నగర్ నుంచి లారీ అసోసియేషన్, వ్యాపారసంగం నుంచి వీర శివాజీ నగర్, ఖబరస్థాన్ నుంచి వంశీహాస్పిటల్, వంశీహాస్పిటల్ నుంచి ఖలీల్ ఆటో ఎలక్ట్రికల్స్ వరకూ ఈ డ్రైన్లు నిర్మిస్తామన్నారు. అలాగే పోచమ్మగుడి చెరువు నుంచి పాత బస్టాండ్ రోడ్డు, ఓల్డ్ బస్టాండ్ రోడ్డు నుంచి గౌడ ఫంక్షన్ హాల్, లక్ష్మీనగర్ కాలనీ నుంచి శ్రీనివాసనగర్, చర్చ్ నుంచి ఊర చెరువు, కావేరమ్మపేట సర్వీస్ రోడ్ నుంచి ఊరచెరువు వరకూ కూడా వర్షపు నీరు ప్రవహించే పెద్ద డ్రైన్లను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. ఈ తొమ్మిది డ్రైన్ల నిర్మాణం పూర్తయితే జడ్చర్ల పట్టణంలో వర్షపునీరు రోడ్లపై నిలబడి ప్రజలు ఇబ్బందులు పడే దుస్థితి ఉండదన్నారు. అలాగే 1 నుంచి 27 వరకూ ఉన్న మున్సిపల్ వార్డుల పరిధిలో మురికినీటి కాల్వలు, సిమెంటు రోడ్లను రూ. 7.44 కోట్లతో నిర్మిస్తామని వివరించారు. ఇది కాకుండా అసంపూర్తిగా ఉన్న జడ్చర్ల మున్సిపాల్టీ భవన నిర్మాణాన్ని రూ.1.50 కోట్లతో పూర్తి చేస్తామని తెలిపారు. జడ్చర్ల పట్టణాభివృద్ధికి నిధులను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

అనాథ భావనను తుంచివేసి సమాజంలో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

వారధి న్యూస్, ఖమ్మం:"మనం బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని," జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చెప్పారు. బుధవారం రాత్రి బతుకమ్మ సంబరాల అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి ఖమ్మం నగరంలోని బాల సదనంలో ఉన్న 27 మంది పిల్లలను కావేరి రెస్టారెంట్‌లో డిన్నర్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పిల్లలతో కలెక్టర్ సరదాగా గడిపారు. "మీరు అనాథలు అని భావించకండి, మీరు సమాజంలోని ఇతర పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో రాణించే అవకాశాలు మీకు కూడా ఉన్నాయి," అని అన్నారు. చదువుపై శ్రద్ధ పెట్టడం ద్వారా మంచి స్థాయికి చేరుకోవడం సాధ్యమని, నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడం ద్వారా ఆనందమైన జీవితం గడపవచ్చని తెలిపారు.పిల్లలకు భవిష్యత్తులో అన్ని విధాల సహకారం అందిస్తామని, చారిత్రక ప్రదేశాలు, విజ్ఞాన పరిశోధన ప్రాంతాలు చూడటానికి సహాయపడతామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం రెస్టారెంట్‌లో పిల్లలతో కలెక్టర్ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

- రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన కు రావాల్సిందిగా వినతి..

వారధి న్యూస్, రాజన్న సిరిసిల్ల: తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డిని గురువారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ లోని సిఎం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో, వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవలకు రావలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే జిల్లాలో పర్యటిస్తానని తెలిపారు. యారన్ డిపో ఏర్పాటు చేయాలని దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కలనెరవేస్తూ.. వేములవాడ కేంద్రంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు యారన్ డిపో మంజూరు చేస్తూ 50 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గత కొన్ని సంవత్సరాలుగా వారి సంక్షేమం కోసం గల్ఫ్ కార్మికులు ఎదురుచూస్తున్న వాటిని నెరవేరుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో మంజూరు చేయడం పట్ల, గల్ఫ్ లో మరణించిన కార్మికుల కు ఎక్స్‌గ్రెసియా విధి విధానాలు విడుదల చేయడం పట్ల గల్ఫ్ కార్మికులు పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



గీత కార్మికుల ప్రాణరక్షణకు ప్రత్యేక కిట్లు

- తొలిసారిగా అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి

వారధి న్యూస్ మహబూబ్ నగర్, కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంద, వారి ప్రాణ రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చెప్పారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడంతో పాటుగా గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయనిరీతిలో గీత కార్మికుల ప్రాణ రక్షణ కోసం రక్షణ కవచాలను కూడా అందిస్తోందని తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీత కార్మికులకు 'కాటమయ్య రక్షణ కవచాల'ను పంపిణీ చేసారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ కూడా గీత కార్మికుల సంక్షేమాన్ని గురించి పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కారణంగానే అనారోగ్యంతో ఉన్న గీత కార్మికులు కళ్లు తిరిగి చెట్ల మీద నుంచి జారిపోయినా, ప్రమాదవశాత్తూ చెట్ల నుంచి కిందకు పడిపోయి మరణించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. చెట్లపై నుంచి పడిపోయిన కారణంగా అనేక మంది గీత కార్మికులు ప్రాణాలను కోల్పోతున్నారనే విషయాన్ని గమనించిన తమ ప్రభుత్వం వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలను చేపట్టిందని వెల్లడించారు. గీత కార్మికులకు ప్రస్తుతం ప్రత్యేకంగా అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాల ద్వారా కార్మికులు సులభంగా చెట్లను ఎక్కగలగడంతో పాటుగా ప్రమాదవశాత్తూ చెట్ల మీద నుంచి కిందకు పడిపోయే ప్రమాదం ఉండదని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కిట్ ధరించిన గీత కార్మికుడు ఎవరైనా ప్రమాదవశాత్తూ చెట్టు పై నుంచి జారిపోయినా కిందకు పడిపోకుండా ఆ కిట్ అతన్ని కాపాడుతుందని వివరించారు. ఈ కిట్ వినియోగంపై ప్రభుత్వం కార్మికులకు శిక్షణ కూడా ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ నుంచి కల్లు గీత కార్మికులుగా లైసెన్స్ పొందిన వారికి మాత్రమే ఈ కిట్లను అందిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో గీత కార్మికులందరికీ ఈ కిట్లు అందేలా చూస్తామని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి ఇందిర,ఎక్సైజ్ శాఖ ఎస్ఐ నాగరాజు తదితరులు హాజరయ్యారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం కల్పించిన మౌళిక వసతులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్,ఆదేశించారు.గురువారం జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలంలోని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. హాస్పిటల్లోని పేషెంట్లను ఎక్కడి నుంచి వచ్చారు వైద్యం సరిగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ భాగంలో మందులు అన్ని ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు చేరుకోవాలని, పేషెంట్లు ఎడల సౌమ్యంగా మాట్లాడాలని తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి భవనం, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సౌకర్యాలు అన్ని బాగున్నాయని, వీటిని వంద శాతం వినియోగించాలని అన్నారు. రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఒపి పెషంట్ల సంఖ్యను పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచుంచారు. పిహెచ్సిలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రిజిష్టర్లలలో ఎప్పటి రికార్డులను అప్పుడే నమోదు చేయాలని రిజిష్టర్లలలో ఖాళీలు ఉండకూడదని సూచించారు. జ్వరాలు ఎక్కువగా విస్తరిస్తున్న సందర్భంగా జ్వరంతో వచ్చే పేషంట్లకు తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టరు సూచించారు.

రతన్ టాటా మరణం భారతదేశానికి తీరనిలోటు

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

వారధి న్యూస్, మల్కాజిగిరి:"రతన్ టాటా మరణం భారతదేశానికి తీరనిలోటు," అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గొప్ప పారిశ్రామికవేత్తగా, మానవతావాదిగా తన ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించిన రతన్ టాటా సేవలను ఆయన కొనియాడారు."ఏ ప్రకృతి వైపరిత్యం వచ్చినా ముందుండి సాయం అందించడంలో రతన్ టాటా ఎప్పుడూ ముందు వరుసలో ఉండేవారు. విలువలకు కట్టుబడి, సమాజానికి తన వంతు సేవ చేయడం ఆయన జీవితంలో ముఖ్య లక్ష్యం," అని రాజేందర్ పేర్కొన్నారు. రతన్ టాటా మరణం భారత పారిశ్రామిక రంగానికి, దేశానికి ఒక తీరని లోటని భావిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నీటి సరఫరాను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

- మిషన్ భగీరథ అధికారులకు అనిరుధ్ రెడ్డి హెచ్చరిక

వారధి న్యూస్ మహబూబ్ నగర్, మిషన్ భగీరథ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయాలు కలిగితే సహించబోనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మిషన్ భగీరథ అధికార సిబ్బందిని హెచ్చరించారు. దసరా సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. తనకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి జడ్చర్ల పట్టణం నుంచి కూడా మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంగా ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. కేవలం సాంకేతిక కారణాలతోనే కాకుండా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కూడా నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదనే ఫిర్యాదులు కూడా తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. బాలానగర్ మండల కేంద్రంలో ప్రజలకు కాకుండా ఒక కంపెనీకి నీటిని సరఫరా చేయడానికే అధిక ప్రాధాన్యతిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. పండుగల పైట కూడా ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి రాకుండా చూడాలని కోరారు. నీటి సరఫరా మెరుగుదల కోసం ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందించేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథకు చెందిన ఎఇఇలతో పాటుగా ఇఇ వెంకటరెడ్డి కూడా హాజరయ్యారు.

ప్రభుత్వ ఉద్యోగులైన రైతు బిడ్డలు

- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు& వెంకన్నగూడ గ్రామస్తులు

వారధి న్యూస్, మహేశ్వరం:సాధించాలి అనే పట్టుదల, కృషి ఉండాలే కానీ సాధించలేనిదంటూ ఏదీ ఉండదు. అలాంటి సంఘటనే తాజాగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, వెంకన్నగూడ గ్రామంలో జరిగింది. సంపూర్ణ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించే బండారి బాలరాజ్ మరియు భారతమ్మలకు నలుగురు ఆడబిడ్డలు. తనకు ఆడబిడ్డలు ఉన్నారని దిగులు ఏమాత్రం లేకుండా వారిని మగ పిల్లలకు దీటుగా తయారు చేయాలని సంకల్పంతో నిరుపేద రైతు జీవనమైనప్పటికీ ఎన్ని కష్టాలు ఎదురైన లెక్కచేయకుండా చక్కగా విద్యాబుద్ధులు చెప్పించి తన పిల్లల్ని తీర్చిదిద్దుకున్నాడు. వారు ఉన్నత స్థాయికి రావాలని నిరంతరం కృషి చేశాడు. తల్లిదండ్రులు తమపై ఉంచిన విశ్వాసాన్ని సఫలం చేస్తూ ముగ్గురు కూతుళ్లు, సదలని పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అనేది జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. నలుగురు సోదరులతో ఉమ్మడి కుటుంబంగా జీవించే బాలరాజు ఇంట్లో ఆనంద ఉత్సవాలు నెలకొన్నాయి. బాలరాజు మొదటి కుమార్తె కానిస్టేబుల్ ఉద్యోగం, మూడవ కూతురు స్టాఫ్ నర్స్ ఉద్యోగం, మరియు నాలుగవ కూతురు ఎస్‌జీటీ టీచర్ ఉద్యోగం సాధించడం సాధించడం జరిగింది. తండ్రి బాలరాజ్ ఈ విజయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకు సహకరించిన అన్నదమ్ములకు, మిగతా కుటుంబ సభ్యులకు తన కూతుళ్లకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారుఈ విజయం రైతు కుటుంబాలకు ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తుంది.తాత్కాలిక ఆనందాలు శాశ్వతం కాదని తల్లిదండ్రుల ఆశయమే తమ లక్ష్యమని అహర్నిశలు కష్టపడి చదివిన ఈ ముగ్గురు అక్కచెల్లెళ్ల విజయం యావత్ విద్యార్థులోకానికి స్ఫూర్తిదాయకమవుతుంది.

రతన్ టాటా చిరస్మరణీయుడు సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్

వారధి న్యూస్, భువనగిరి:పారిశ్రామిక దిగ్గజం, గొప్ప మానవతావాది రతన్ టాటా చిరస్మరణీయుడని సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ అభిప్రాయపడ్డారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రతన్ టాటా సంతాప సభను సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ, "రతన్ టాటా తన జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని, భారత పరిశ్రమలను నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన మానవతా విలువలతో కోట్లాది జీవితాలను ప్రభావితం చేశారు. కరోనా సమయంలో అనేక మంది అభాగ్యులకు సహాయం చేసి గొప్ప మానవతావాదిగా నిలిచారు. ఆయనకు భారత ప్రభుత్వం భారత రత్నను ఇవ్వడం సంతోషకరమైనది," అని అన్నారు.బట్టు రాంచంద్రయ్య మాట్లాడుతూ, "బ్రిటిష్ కంపెనీలను కొనుగోలు చేసి వారినే కార్మికులుగా నియమించి, భారత పరిశ్రమలను అంతర్జాతీయస్థాయిలో నిలిపిన ఘనత రతన్ టాటాకే చెందుతుంది," అని పేర్కొన్నారు.సంతాప సభలో సామాజిక ఉద్యమ నాయకులు, జర్నలిస్టులు పాక జహంగీర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు అచ్చంపేటలో నల్లమల్ల బతుకమ్మ ఉత్సవాలు

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: దసరా నవరాత్రుల పురస్కరించుకొని శుక్రవారం రాత్రి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యం లో నల్లమల్ల మహా బతుకమ్మ ఉత్సవాలు (మ్యూజికల్ నైట్) పేరిట వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి గాయకులు గాయకులు నల్లగొండ గద్దర్, రేలారే గంగా, బిగ్ బాస్ ఫేమ్ బోలే షావలి మొదలైన కళాకారులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం మైదానంలో ఎక్కడ నిర్వహించనున్నారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరైన విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్వీపర్‌గా పని చేస్తూ కూతురిని టీచర్ చేసిన తండ్రి



వారధి న్యూస్, పానుగల్: మాధవరావుపల్లి గవర్నమెంట్ స్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న మండ్ల వెంకటయ్య తన కూతురు వనితను బాగా చదివించి సెకండరీ గ్రేడ్ టీచర్ (SGT)గా నిలిపాడు. వెంకటయ్య కష్టపడి పని చేస్తూ తన ఒక్కగానొక్క కూతురి విద్యకు ప్రాధాన్యం ఇచ్చి, వనితను సెకండరీ గ్రేడ్ టీచర్‌గా స్థిరపడేలా చేయడం పట్ల గ్రామస్థులందరూ ముచ్చటించారు.వనిత SGT ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్థులు ఆమె కుటుంబాన్ని అభినందించారు. ఇది గ్రామంలో విద్యకు, కృషికి ప్రాధాన్యమిస్తున్న గొప్ప ఉదాహరణగా నిలిచింది.

గాంధీ లో వరల్డ్ మెంటల్ హెల్త్ డే ర్యాలీ

- మెంటల్ హెల్త్ సమస్యల గురించి తమను సంప్రదించవచ్చు
- సైకీయట్రిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనుపమ

వారధి న్యూస్, హైదరాబాద్ : వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో గాంధీ మెడికల్ కాలేజీ సైకీయట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించరు. ఈ ర్యాలీ లో డాక్టర్, ప్యాకల్టీ పాల్గొన్నారు. మెంటల్ హెల్త్ కు సంబందించిన అంశాలు, సందేహాలకు గాంధీ హాస్పిటల్ లో తమ ను సంప్రదించవచ్చును సైకీయట్రీక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనుపమ తెలిపారు.

రాజన్న సిరిసిల్ల లో రేవంత్ రెడ్డి చిత్రంతో బతుకమ్మ..



వారధి న్యూస్,రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత గోగురి శ్రీనివాస్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రం వచ్చేలా పూలు పేర్చి బతుకమ్మను చేశాడు. ఈ దృశ్యం పలువురిని ఆకట్టుకుంది.

పిడీస్ బియ్యం అక్రమ రవాణా: వాహనం స్వాధీనం

వారధి న్యూస్, తుర్కపల్లి: తుర్కపల్లి మండలం ములకపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీలు చేస్తుండగా, టాటా ఇంట్ర వాహనంలో (TG07U0100) 80 బస్తాలలో నలబైక్వింటాళ్ల పిడీస్ బియ్యాన్ని అనుమతులు లేకుండా మహేష్ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు అట్టివాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా, వాహనాన్ని ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తక్యుద్దీన్ తెలిపారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వారధి న్యూస్,వనపర్తి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ తమ విధులతో పాటు ఆరోగ్యం పైన కూడా దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్లోని ప్రజా వాణి హాలులో ఐడీఓసీ సిబ్బందికి జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.డీఎంహెచ్ఓ జయచంద్ర మోహన్ ఆరోగ్యం ప్రాముఖ్యత, జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కొంత సమయం వ్యాయామం కోసం కేటాయించి, శారీరక, మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రస్తుతం అలవడే అలవాట్లు భవిష్యత్తులో మన ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కూడా శారీరక, మానసిక ఆరోగ్యం మధ్య సమతుల్యత అవసరమని, ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఒత్తిడులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉంటామన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అచ్చంపేట బ్రాండ్ ఇమేజ్ ని పెంచడమే నా లక్ష్యం

- అచ్చం పేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: అచ్చంపేట పట్టణమును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బ్రాండ్ ఈమెజిని పెంచడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. గురువారం రాత్రి అచ్చంపేట పట్టణంలో శుక్రవారం రాత్రి నల్లమల మహా బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఐ లవ్ అచ్చం పేట సింబల్ జమ్మి చెట్టు తదితర పనులను పరిశీలించారు.అచ్చంపేట పట్టణంలోని శ్రీ మార్కండేయ టెంపుల్ ఎదురుగా సీతారాల గుట్ట వద్ద రేపు నిర్వహించే నల్లమల్ల మహా బతుకమ్మ మ్యూజికల్ నైట్ ప్రోగ్రామ్ లో పట్టణ ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు అందరు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. 70 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు,మల్లంకుంట ను సుధరికరణ చేసి బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ గార్ల పాటు శ్రీనివాస్, ఉమామహేశ్వర దేవాలయం చైర్మన్ బీరం మాధవరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎల్.ఆర్.ఎస్. సర్వేను పక్కాగా నిర్వహించాలి

- కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

వారధి న్యూస్,పిట్లం: ఎల్.ఆర్.ఎస్. సర్వేను పక్కాగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పిట్లం మండలంలో అన్నారు. పిట్లం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎల్.ఆర్.ఎస్. సర్వేను పరిశీలించారు.అనంతరం, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల స్టాక్, లాబరేటరీ పరీక్షలు తదితరాలను అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లోని ఏ.ఎన్.సి. రిజిస్టర్‌లను పరిశీలించి, మందుల పంపిణీ సక్రమంగా జరగాలని, పనికిరాని పరికరాలను తొలగించాలని సూచించారు. ఆసుపత్రిలో టాయిలెట్ల లేమితో సిబ్బందికి ఇబ్బందులు ఉన్నాయని డాక్టర్లు తెలియజేయగా, ప్రతిపాదనలు పంపాలని అన్నారు.కలెక్టర్ అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలించి, డంపింగ్ యార్డును సందర్శించారు. నిర్వహణ సరిగా లేదని, ఇంటింటి చెత్త సేకరణ చేసి, డంపింగ్ యార్డులో సెగ్రిగేషన్ చేయాలని సూచించారు. నిర్వహణలో అవగాహన లేకపోవడంతో పిట్లం పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు డా. రవీంద్ర కుమార్, డా. విజయ లక్ష్మి, మండల పరిషత్ అధికారి వి. కమలాకర్, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీఓ యాదగిరి, ఆర్.ఐ సితాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వారధి న్యూస్, బిజినపల్లి: బిజినపల్లి మండలంలోని మంగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002 03 పూర్వ విద్యార్థులు 21 సంవత్సరాల తర్వాత గురువారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బాల్య మిత్రులను కలుసుకొని అనుభూతులతో నిండిన ఈ సమ్మేళనం నిర్వహించారు.గత స్మృతులను గుర్తుచేసుకుంటూ, మిత్రులతో ఉన్న అనుబంధాలు, ఉపాధ్యాయులతో గడిపిన క్షణాలను స్మరించుకున్నారు. కొందరు విద్యార్థులు భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. విద్యా కాలంలో ఏర్పడిన సంబంధాలను పునరుద్ధరించుకుంటూ, ఆర్థికంగా వెనుకబడిన మిత్రులకు సహాయం అందించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి, స్వామి, మల్లికార్జున్, లట్టుపల్లి ఎండీ జహంగీర్, మోహన్, సురేష్, పర్వత్ రెడ్డి, ఆలేటి కురుమూర్తి కృష్ణయ్య, రాజేష్, తిరుపతయ్య, సుధాకర్, నవిత, రాధ, జ్యోతి, మల్లీశ్వరి, సాయిలీల తదితరులు పాల్గొన్నారు.

రైళ్ల పై రాళ్లు విసురుతున్న వ్యక్తులు అరెస్ట్

వారధి న్యూస్, హైదరాబాద్ : సికింద్రాబాద్ నుంచి వెళ్లే రైళ్ల పై ఉద్దేశ్యకపూర్వకంగా రాళ్లు విసురుతున్న ఒక వ్యక్తిని రైల్వే ప్రొటెక్షన్ పోలీసు బృందం అరెస్టు చేసింది. రాళ్లు విసురుతు, రైల్వే సామాగ్రి సైతం ధ్వంసం చేసినట్టు గుర్తించిన రైల్వే పోలీసులు. ప్రయాణికులు రైల్వే ఆస్తులకు ఎలాంటి ప్రమాదం కలిగించిన ఎట్టి పరిస్థితిలో ఊరుకునేది లేదని, అలాంటి వ్యక్తుల పై కఠిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వారధి న్యూస్, చందుర్తి చందుర్తి మండల కేంద్రంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా యువకులతో కలసి ప్రభుత్వ విప్ సరదాగా నృత్యాలు చేశారు..పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శంకుస్థాపన

- రాష్ట్రవ్యాప్తంగా 28 చోట్ల స్కూళ్ల నిర్మాణం
- షాద్‌నగర్‌లో రేవంత్, మధిరలో భట్టి ప్రారంభోత్సవాలు
- ఘనంగా నిర్వహించాలని సీఎస్ ఆదేశాలు

వారధి, స్టేట్ బ్యూరో: తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా రేపు 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని ఆయా జిల్లాల కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. గురువారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులకు శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న సీఎం ఆదేశాల మేరకు రేపు వివిధ జిల్లాల్లోని 28 ప్రాంతాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్టు సీఎస్ తెలిపారు.మొదటగా రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ నియోజకవర్గంలోని కొండుర్గ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలియచేసారు. అలాగే రేపు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధిత జిల్లాల మంత్రులు, ఇంచార్జ్ మంత్రుల ఆమోదం పొందిన అనంతరం, ఈ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సవ వాతావరణంలో, ఘనంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులందరినీ ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని సూచించారు. ప్రస్తుతం భూమి లభ్యత ఉన్న ఈ 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రెండవ దశలో ఇతర ప్రాంతాల్లో భూమిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని సీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా శంకుస్థాపన జరిగే 28 నియోజకవర్గాలను వెల్లడించారు. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్గొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అందోల్ చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట్, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, పర్కాల, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్ కర్నూల్, మానకొండూర్, నర్సంపేట, జడ్చర్ల లో శంఖుస్థాపనలు జరుగుతాయని శాంతికుమారి వెల్లడించారు. కాగా తెలంగాణలోని పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను అందించేందుకు ప్రతీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గాంధీ ఆస్పత్రిలో నిర్మాణ పనుల హెచ్చరికల బోర్డు లేకుండా నిర్మాణాలు

- ఏదైనా జరగరానిది జరుగుతే ఎవరూ బాధ్యత..?
- నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు హెచ్చరిక బోర్డులు పెట్టాలంటున్న రోగులు

వారధి న్యూస్, హైదరాబాద్: గాంధీ ఆసుపత్రికి రోజు వందలాదిగా నిరుపేద ప్రజలు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి వైద్యం కోసం వస్తుంటారు. ఇలాంటి గాంధీ హాస్పిటల్ ఆవరణంలో ఇటీవల డ్రైనేజీ పైప్ లైన్ పనుల కోసం పనులు నిర్మాణ పనులు చేపట్టారు. నిర్మాణం జరుగుతున్న సమయంలో కాంట్రాక్టర్ పని జరిగే స్థలం ముందు నిర్మాణాలు జరుగుతున్నాయని హెచ్చరిక బోర్డులు పెట్టాలి అనే నిబంధన ఉంటుంది. హెచ్చరిక బోర్డ్స్ ఎక్కడ పెట్టలేదు. నిర్మాణం జరిగిన ప్రదేశంలో ఇనప చువ్వలు బయటికి కనిపిస్తున్నాయి. అటుగా వెళ్లే డాక్టర్స్, నర్సులు, సిబ్బంది, రోగిలు , మెడికల్ కాలేజీ స్టూడెంట్స్ ఎవరికైనా ఈ ఇనుప చువ్వల వల్ల ప్రమాదం జరుగుతే ఎవరూ బాధ్యత వహిస్తారుని ప్రశ్నార్థంగా మారింది. ఇప్పటికైనా మేలుకొని నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో నిర్మాణ హెచ్చరిక బోర్డులు పెడితే బాగుంటుందని గాంధీ హాస్పిటల్ వచ్చే రోగులు, రోగుల సహాయకులు వెల్లడించారు. ఇలాంటి నిర్లక్ష్యం గా నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కు నిర్మాణ పనుల హెచ్చరిక బోర్డులు పెట్టాలని కనీస అవగాహన లేకపోవడం ఆశ్చర్యంగా ఉందని అంటున్న గాంధీ హాస్పిటల్ కొచ్చే రోగులు తెలిపారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.vaaradhinews.com